

# జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి వినతి

## -కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

తెలంగాణ వీణ ,మల్కాజిగిరి

ఖైరతాబాద్ లోని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ పి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అశోక్ రెడ్డి వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజలక్ష్మి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాజ్పేయి నగర్ డిఫెన్స్ కాలనీ సెక్షన్ లోనే భూగర్భ జలాల పైప్ లైన్ పెండింగ్ ప్రపోజల్ బడ్జెట్ మంజూరు ఇవ్వాలని కార్పొరేటర్ ఎండికీ తెలిపారు.. వినాయక నగర్ డివిజన్లో చాలా రోడ్లు పైన డ్రైనేజీ వైర్లు దాటుకొని రోడ్డు మీద నడవాల్సి వస్తుందని ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఎండికి తెలిపారు. సానుకూలంగా స్పందించి బడ్జెట్ అన్ని పనులకు ఇప్పుడు ఇవ్వలేమని విడతలవారీగా బడ్జెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు



# సైబర్ క్రైమ్ భద్రత చర్యలపై విద్యార్థులకు అవగాహన సదస్సు...

తెలంగాణవీణ, కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని విజయ హైస్కూల్ లో షీ-టీం నేతృత్వంలో మహిళలకు, సైబర్‌క్రైమ్‌లో భద్రతా చర్యలపై దృష్టి సారించే అంశాలపై విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. కుషాయిగూడ డివిజన్‌కు చెందిన షీ టీమ్ ఇన్‌చార్జి శ్రీనివాస్ , హెడ్ కానిస్టేబుల్ భాగ్యలక్ష్మి లు ఆన్‌లైన్ భద్రత, స్వీయ-అవగాహన, అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడం పట్ల ప్రముఖ్యత అవసరమైన వ్యూహాలను 9, 10 వ తరగతుల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచాన్ని సురక్షితంగా నావిగేట్ చేయడానికి ప్రతి ఒక్కరికీ విలువైన జ్ఞానాన్ని సమకూర్చి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైబర్ నేరాల పట్ల ఎలా మెలగాలో వాటిని ఎలా అదుపు చేయాలో వివరించారు. సురక్షితమైన కమ్యూనిటీని నిర్మించడంలో అంకితభావం కలిగి సురక్షితమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడం కోసం మెరుగైన అవగాహనను షీ టీంకు, సురక్షితమైనసహాయక వాతావరణాన్ని పెంపొందించడం పట్ల పాఠశాల నిర్వహకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్ ,ప్రిన్సిపల్ , కో ఆర్డినేటర్ లు పాల్గొన్నారు.







# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి ?

## -అడ్డగోలుగా మల్కాజిగిరి సర్కిల్లో అక్రమ నిర్మాణాలు...

## - సెల్లార్లు...షెడ్లు ..బహుళ అంతస్తుల నిర్మాణాలు -చోద్యం చూస్తున్న అధికారులు....

తెలంగాణవీణ, మౌలాలీ



మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో యథేచ్ఛగా అక్రమ సెల్లార్లు, షెడ్ల నిర్మాణాలు, బహుళ అంతస్తల భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న నిర్మాణాలు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతోనే వెలుస్తున్నాయనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. మల్కాజిగిరి, మౌలాలీ, ఈస్టుఆనంద్ బాగ్, వినాయక్ నగర్, నేరేడ్మేట్, గౌతంనగర్ డివిజన్ లపరిధిలోని పలు కాలనీల్లో అక్రమ సెల్లార్లు, బహుళ అంతస్తులు భవనాలు, ఆదనపు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నామున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. అనుమతులకు మించి ఆదనపు అంతస్తుల నిర్మాణాలు పెంట్ హౌజ్ ల నిర్మాణాలు సిబ్బంది కనుసన్నల్లోనే జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈస్టు ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలోని సెల్లార్ నిర్మాణం , యాప్రాల్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా బాపూజీనగర్ సాయిబాబ ఆలయం వెనుక లో బహుళ అంతస్తుల భవనం,అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరుగా సాగుతున్నా అధికారులు పట్టించుకున్న దఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మల్కాజిగిరి లాల్వాణీనగర్ లో వెలుస్తోన్న షెడ్డు నిర్మాణం..



బాపూజీనగర్ లో ఆగని అదనపు అంతస్తుల నిర్మాణం

యాప్రాల్ ప్రధాన రహదారి పక్కనే వెలుస్తోన్న నిర్మాణం...

యాప్రాల్ లో రెసిడెన్షియల్ జోన్ లో జోరుగా కమర్షియల్ నిర్మాణాలు...

ఈస్టుఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో వెలుస్తోన్న సెల్లార్ నిర్మాణం..

# పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

## తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్,నవంబర్12(తెలంగాణ వీణ):

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



